A-000252

Vol VI
No 1

20th June, 1974
(Thursday)
30th Jyeshtha, 1896 S E.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS

Pages

Condolence Motion

re Demise of Sri B V Subba Reddy, Deputy Chief Minister and Member, Andhra Pradesh Legislative Assembly

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD

1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker** Sri P Ranga Reddy

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen**
1 Sri Kaza Ramanadham
2 Sri Baddam Yella Reddy
3 Smt D Indira
4 Sri M Yellappa

**Secretary** Sri A Shanker Reddy, B A, LL B

**Assistant Secretaries·**

1 Sri M Ramanadha Sastry
2 Sri P Ranga Rao
3 Sri E Sadasiva Reddy
4 Sri V K Viswanath
5 Sri S Purnananda Sastry
6 Sri K Satyanarayana Rao
7 Sri R N. Sarma

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES
## OFFICIAL REPORT

Twenty Fourth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 20th June 1974

The House met at Five of the Clock in the evening

(Mr Speaker Sri P Ranga Reddy in the Chair)

### CONDOLENCE MOTION

re Demise of Sri B V Subba Reddy, Deputy Chief Minister and M L A

ముఖ్యమంత్రి (శ్రీ జె వెంగళరావు) —అధ్యక్షా! ఈక్రింది విషయమును ప్రతిపాదిస్తున్నాను 5-00 p. m.

"ఉపముఖ్యమంత్రి గౌరవ సభ్యులు అయిన శ్రీ బి వి సుబ్బారెడ్డిగారి అకాలమరణానికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ఈ సభవారు తమ హృదయపూర్వకమైన సానుభూతిని తెలియచేస్తున్నారు"

మిస్టర్ స్పీకర్ — తీర్మానం ప్రతిపాదించడం జరిగింది

శ్రీ జె వెంగళరావు — అధ్యక్షా! శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు ఈనెల 8 వ తేదీన అకస్మాత్తుగా మరణించడం జరిగింది వారు తలవని తలంపుగా మరణించడం మన అందరికి విచారకరమైన విషయం శ్రీ సుబ్బారెడ్డిగారు పెద్దలు బహుశా మన శాసన సభలో వయసులో కూడా చాలమందికంటె ఎక్కువ పెద్దలు 70 సంవత్సరాలకంటె పైన వయస్సున్నవారు సుమారు 44 సంవత్సరాలు ప్రజారంగంలో జీవితాన్ని గడిపిన పెద్దలు కర్నూలు జిల్లా బోర్డు అధ్యక్షులుగా మూడు పర్యాయములు ఉండినారు కోయలకుంట్ల నియోజక వర్గం నుంచి ఈ శాసన సభకు ఎన్నికయినవారు ఈ శాసన సభకు రెండు పర్యాయములు అధ్యక్షులుగా ఉండి ఉపముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి సేవ చేసినవారు శ్రీ సుబ్బారెడ్డిగారు నిష్కర్షగా నిర్మొగమాటంగా మాట్లాడేవారు

---

An asterisk before the name indicates correction by the Member

వారి అకాలమరణానికి విచారాన్ని తెలియపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలుగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియబరుస్తూ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) — అధ్యక్షా! కీర్తిశేషులు బి వి సుబ్బారెడ్డి గారు మన జాతీయ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ప్రముఖనాయకులలో ఒకరు ఒక ప్రముఖ న్యాయవాదిగా ఉంటూ తరువాత రాజకీయరంగంలో ప్రముఖపాత్ర వహించి మన శాసన సభలో స్పీకరుగా ఉంటూ సమర్థవంతంగా పని నిర్వహించారు ఆ కాలంలోనే భారత సోవియట్ సాంస్కృతిక సంఘానికి రాష్ట్రస్థాయిన అధ్యక్షులుగా ఉంటూ ఉభయదేశాల మైత్రికోసం జరిగిన కృషిలో వారు కూడా ప్రముఖ పాత్ర వహించారు వారితోపాటు ఆ సంఘానికి ఉపాధ్యక్షులుగా నేను వారితోపాటు ఉండడం ఆ రకంగా ఆ కృషిలో కొంత నా పాత్ర ఉంది తర్వాత మన రాష్ట్రి ఉపముఖ్యమంత్రిగా ఉంటూ మన పరిపాలనా విభాగంలో కూడా వారు కృషిచేశారు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారు నిర్మొహమాటమైన భావాలతో ఉండిన మనిషి మేము లైఫ్ ప్రిజనర్సుకు విడుదల విషయంలో కలుసుకోవాలనుకున్న మరునాటి ఉదయానికి వారు ఆకస్మికంగా అంతకుముందు రోజు రాత్రి మరణించారనే వార్త తెలిపినది అరగంటలో అక్కడికి వెళ్ళడం జరిగింది వారు వయస్సులో పెద్దఅయినప్పటికి కూడా కొంతకాలం రాజకీయరంగంలో, పరిపాలనలో ఉంటారని అనుకున్నాము ఇదివరకే వారికి గుండె జబ్బు ఉన్నప్పటికీ ఆకస్మికంగా ఇట్లాంటి ప్రమాదం వస్తుందని అనుకోలేదు ఆకస్మికంగా మరణానికి గురిఅయినందుకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేస్తూ మన సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) — అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ బి వి సుబ్బారెడ్డి గారు అనుకోకుండా ఉన్నట్లుండి హృద్రోగానికి గురిఅయి మరణించడం జరిగింది వారు న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, సభాపతిగా, జిల్లాబోర్డు అధ్యక్షులుగా రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షులుగా, పి సి సి సభ్యులుగా, ఎ ఐ సి సి సభ్యులుగా అనేక పదవులలో ఉండిన వ్యక్తి ఆ పదవులను ఉపయోగించి ప్రజాసేవ చేసిన వ్యక్తి వారు ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి రాణింపు తెచ్చిన వ్యక్తి ఆ వ్యక్తి ఈ నాడు మన మధ్య లేకపోవడం ఈ శాసన సభకే కాకుండా రాష్ట్రానికే పెద్ద లోటు అని చెప్పి తీరాలి ఆయన మీద కొన్ని అపనిందలు ఆఖరు రోజులలో రావడం జరిగింది ఒకనాడు కాకినాడ సమావేశములో ఆంధ్రోద్యమం తీవ్రంగాఉన్నప్పుడు ఆత్మాహుతి చేసుకుంటారని ప్రకటించినట్లు అది జరుగలేదని, అనుకున్నమాట నెరవేర్చలేదని, వాగ్దానం నెరవేర్చలేదని అపోహపడడం జరిగింది ఆ రోజు కాకినాడ సమావేశానికి వెళ్ళే భాగ్యం నాకు కలుగలేదు నేను జైలులో ఉన్నాను కాబట్టి కాకినాడ సమావేశంలో

ఆ రోజు శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు ఆత్మాహుతి చేసుకుంటారని ప్రకటించి ఉండకపోతే అక్కడ హాజరైన కాంగ్రెసు శాసనసభ్యులు ఏమయిపోయి ఉండేవారని భయ సందేహాలు కలిగినవి అక్కడ శాసనసభ్యులు రాజీనామా యిస్తేతప్ప బయటికి రావడానికి లేదని ప్రకటించారు ప్రజలు అటువంటి సమయంలో ఎంతో ఉద్రేకంతో శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు మాట్లాడి అక్కడ ఉన్న ప్రజానీకాన్ని సంతోషపెట్టారు ఫిబ్రవరి 5వ తేదీన తాము ఆత్మాహుతి చేయబోతున్నానని ఆ తేదీవరకు ఓపిక పట్టాలని ప్రకటన చేసిన తరువాతనే అక్కడి శాసనసభ్యులకు రక్షణ లిగిందనే విషయం యిక్కడ హాజరైన చాల మందికి తెలుసును కనుక వారిని నిందించాల్సిన అవసరం లేదు భారం నెత్తిన వేసుకుని, విద్యార్థులు, ప్రజలు, చుట్టుముట్టినప్పుడు తమ అనుచరులను రక్షించడానికి స్లోగన్సు యిచ్చారు కాని మనస్ఫూర్తిగా యిచ్చినటువంటివి కావేమోననిపిస్తున్నది కాని ఫిబ్రవరి 4వ తేదీనాడు వారికి నేను తీరని అపచారం చేయడానికి ప్రయత్నం చేశాను ఫిబ్రవరి 5 తేదీన సెల్ఫ్ యిమోలేషన్ చేసుకుంటారేమోనని గుంటూరు జిల్లా కలెక్టరుగా ఉన్న జయభారతరెడ్డిగారు నరసారావుపేటలో ఉండగా అక్కడకు నేను వెళ్ళి సుబ్బారెడ్డిగారు గుంటూరు జిల్లాలో ఆత్మాహుతి చేసుకుంటే చెడ్డ పేరు వస్తుంది కాబట్టి వెంటనే అరెస్టుచేసి జైలుకు పంపండి, నన్నుకూడా జైలుకు పంపండి నేను వారికి అన్ని సేవలు జైలులో చేస్తాను అని చెప్పడం జరిగింది జయభారతరెడ్డిగారు మీసా (MISA) క్రింద అరెస్టు చేయడాని పర్మిషను యివ్వవలసిందిగా నరీన్‌గారితో ట్రంక్ కాల్‌లో మాట్లాడగా సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషను యివ్వలేదు కాబట్టి శ్రీ బి వి సుబ్బారెడ్డిగారిని అరెస్టు చేయకండి అని జయభారతరెడ్డిగారికి చెప్పడం జరిగింది ఫిబ్రవరి 5వ తేది గడచిపోయింది అప్పుడు శ్రీ బి వి సుబ్బారెడ్డిగారిమీద చాలమందికి కోపం కలిగింది ఆత్మాహుతి చేసుకోలేదని, మరి రానే వచ్చింది మార్చి 1వ తేదీ చిత్తూరు సమావేశానికి అందరం హాజరైనాము వస్తూవుంటే కడపలో అనుకోకుండా ఎన్ జి ఓ లు ఆహ్వానించడం, సభ పెట్టడం జరిగింది ఆ సభలోనే అయన మరణించి ఉండాల్సింది అక్కడ జలియన్‌వాలాబాగ్‌గా తయారైనది, మిత్రులు కొంతమంది చనిపోవడం, కొంతమంది గాయపడడం జరిగింది ఆ రోజు వారికి వీరమరణం ప్రాప్తించి ఉండేది పొట్టి శ్రీరాములు గారివలె త్యాగి అయిపోయి వుండవలసిన వ్యక్తి మరి ఈ నాడు వారు లేని లోటు తీరని లోటు అని మనవి చేస్తున్నాను అంతటి సమర్థుడైన వ్యక్తినిచూసి ఉపముఖ్యమంత్రిగా నియమించాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను వారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సోషలిస్టు డెమాక్రాటిక్ ఫ్రంటు తరఫున సానుభూతి ప్రకటిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

Sri A Sriramulu (Eluru) —Mr Speaker Sir, in the death of Mr Subba Reddy, the State has lost a patriot and a fighter I had the opportunity of working with him during the agitation for separate 5-10 p m

Andhra Even at that time he was not keeping good health Despite bad health, he braved a lot of strain and stress I am only sorry that this gentleman did not live either to see a separate State or to see the successful implementation of the 6-point formula for which he stood While fully supporting the motion moved by the Leader of the House, I convey condolences to the bereaved family on behalf of my group and myself

( Sri Sultan Salahuddin Owaisi ) سری سلطان صلاح الدین اویسی

( یاقوت پورہ ) — مسٹر اسپیکر سر۔ ہاؤس میں جو ریزولیوشن پیش کیا گیا ہے میں اور میری پارٹی اسکی پوری پوری تائید کرتے ہیں۔ بی۔ وی۔ سبا ریڈی صاحب جب ۱۹۶۲ع میں ہم اسمبلی آئے ہوئے اتفاق سے میں بھی ہم اسمبلی آیا ہوا۔ یہ بات قابل ذکر ہے کہ سبا ریڈی صاحب نے باوجود مخالف پارٹی اور اختلافات کے ( ان چیزوں کا خیال کئے بغیر ) مجھے مسلمانوں کے مسائل پیش کرنے کا پورا پورا موقع دیا۔ ہر معاملہ میں میری مدد کی اور جب کبھی مجھے دقت محسوس ہوئی۔ وہ اسی طور پر میری مدد کرتے رہے۔ ہم انکی ساتھ کو کبھی بھلا نہیں سکتے اور جب دوسرے حالات کر رہے تھے۔ انہوں نے میری رہنمائی کی۔ مجھے سمجھایا اور بڑے خراب سیدانہ فیصلے اس ایوان میں کئے۔ اسلئے ہم انکا احترام کرتے ہیں اور میری دعا ہے کہ انکے پسماندگان کو خدا صبر جمیل عطا کرے۔

శ్రీ కె రంగదాసు (కొల్లాపూర్) —అధ్యక్షా, శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు ఈ రోజున మన హౌస్‌లో లేని కొరత ఇంతింత అని చెప్పడానికి వీలులేదు వారు యిక్కడ స్పీకరుగా వుండి రాష్ట్రానికి ఎనలేని సేవ చేయడమే కాకుండా చాల చక్కని సంప్రదాయాలను నెలకొల్పారు వారు స్పీకరుగా వున్నప్పుడు ఏ పార్టీకి గాని, ఏ వ్యక్తులకు గాని ఎలాంటి అన్యాయం జరుగకుండా అందరిని సమదృష్టితో, నిష్పాక్షికముగా చూస్తూ వ్యవహరించారు అలాంటి వ్యక్తి ఈ రోజున మన హౌస్‌లో లేకపోవడము మనకే కాకుండా, మన దేశానికే తీరని లోటు అని భావించకతప్పదు అకాల మృత్యువుకు పాల్పడిన వారి ఆత్మకు శాంతిని కల్గించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా పక్షాన, నా గ్రూప్ పక్షాన సానుభూతిని తెలియచేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) -అధ్యక్షా, ఉపముఖ్యమంత్రి అయిన బి వి సుబ్బారెడ్డిగారు ఈ నాడు మన మధ్య లేకపోవడము చాలా విచారకరం హార్ట్ ఎటాక్ వల్ల చనిపోయారు వారి మరణము ఒక్క కాంగ్రెసుపార్టీకే కాకుండా మొత్తము ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికి తీరని లోటు అని చెప్పవలసి వుంటుంది తెలుగు మాట్లాడే ప్రజలు రెండు రాష్ట్రములుగా వుండవచ్చునని వారు వుద్యమము నడిపి, చేసిన సేవ ఎంతో వుంది ఉపముఖ్యమంత్రి పదవిలో వున్న ప్రజాసమస్యలకోసము తమ పదవికి రాజీనామా చేశారు స్పీకర్ గా

వున్నపుడు కూడ మంత్రులు రూల్సును సరిగా పాటించడములేదని తను పదవికి రాజీనామా చేశారు వారు చేసిన త్యాగాలను ఎన్నడూ మరిచిపోలేము ప్రజా సమస్యలగురించి ఎంతో కృషి చేశారు ముల్కీ రూల్సుని రద్దు చేయాలని, కాంగ్రెసు పార్టీ మానిఫెస్టోలోకూడ లేకుండా తీసివేయాలని ఎంతో తీవ్రముగా పోరాడినవారు ముఖ్యమంత్రి ఆ ప్రాంతము వారైతే ఉపముఖ్యమంత్రి ఈ ప్రాంతము వారు వుండాలని యిటువారు ముఖ్యమంత్రిగా వుంటే అటువారు ఉపముఖ్యమంత్రిగావుండాలని 1956 అగ్రిమెంటుప్రకారం వారు ఉపముఖ్యమంత్రి అయినారు వారు ఈనాడు మనమధ్య లేరు వారి మరణానికి సంతాపమును నా తరపున, మా రిపబ్లికన్ పార్టీ తరపునుంచి తెలియచేస్తున్నాను

శ్రీ యం ఓంకార్ (నర్సంపేట) —అధ్యక్షా, పూజ్యులైన శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు అకాల మరణము పొందడము చాల విచారకరమైన విషయము వారి జీవిత విశేషాలు, గుణగణాలను వివరించడానికి నాకు పూర్తిగా తెలియవు కాని కొన్ని విషయాలు మాత్రము చాల స్పష్టముగా ప్రజలందరి ముందు వున్నవి వారు స్పీకరుగా వున్నపుడు ప్రతిపక్షాల మన్ననలు బాగా పొందగలిగారు పేద ప్రజలకు సంబంధించిన సమస్యలు భూముల సమస్య, నిర్బంధ విధానానికి వ్యతిరేక సమస్య, ప్రజల ఆర్థిక రాజకీయాలకు సంబంధించిన విషయాలు యీ సభలో వచ్చినపుడు ప్రతిపక్షాల వాయిస్ సరిగా విన్పించడానికి వీలుగా వారు చాల సహాయపడినారనేది ఎన్నటికి మరువరాని విధంగా నిలబడిన సత్యము ఒక సమయములో పాలక పక్షముతో వచ్చిన అగాధాలో యీ సభకు వున్న గౌరవమును నిలిపే నిమిత్తము స్పీకరు పదవికి రాజీనామా యిచ్చి బయటకు రావడం జరిగింది బహుశా ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా యి విషయములో చరిత్రను సృష్టించిన వారు వీరేయేమో అని చెప్పవచ్చు తిరిగి పదవికి ఒప్పుకోవడము సమంజసమా, అసమంజసమా అనేది వివాదాస్పదమైనది దానిని వదిలిపెద్దాము ఏమైనప్పటికి చరిత్రలో ఒక ప్రధాన సంఘటనలో పాల్గొన్న వ్యక్తిగా వున్నారు వారి అకాల మరణము చాల లోటును కల్గించినది వారి మరణానికి నా తరపున, నా పార్టీతరపున పూర్తి సానుభూతిని, సంతాపమును తెలియచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ సి వి కె, రావు (కాకినాడ) —అధ్యక్షా, ఇక్కడ ఉపముఖ్యమంత్రిగా వుండి, అందరిలో పెద్ద అయిన శ్రీ బి వి సుబ్బారెడ్డిగారి మరణము విషయములో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తూ కొన్ని మాటలు చెప్పదలచుకొన్నాను శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు రాజకీయముగా యిప్పుడున్న బూర్జువా వ్యవస్థలో అన్ని హోదాలు పొందిన మహనీయుడు అది సులువైన విషయము కానేకాదు అధికారములో వున్నవారు చులకనగా అనుకోవచ్చు కాని పరిపాలనా యంత్రాంగములో పదవులు పొందడము అంత సులువైన విషయము కాదు ఆయన నుంచి కొన్ని గుణపాఠాలను నేర్చుకోవాలని యీ శాసనసభలోని సహచరులకు విన్నవించదలచుకొన్నాను వారి విజయానికి కారణము ఏమిటి ? ఎన్ని కష్టములు వున్నప్పటికి ఓర్మి వహించే గుణము వారికి

వుంది ఎక్కువ వయస్సు వచ్చినతోడనే కొంతమంది అతిత్వరితముగా రంగము నుంచి పారిపోతారు ఎన్ని చిక్కులు వచ్చినప్పటికి పారిపోని మనిషిగా వారినుంచి మనము నేర్చుకొనవలసివుంటుంది వారు యిక్కడ అధ్యక్ష స్థానములో వున్న సమయములోనే వారితో నేను పరిచయము చేసుకొన్నాను,

5-20 p m 1952 వ సంవత్సరం నుండి నేను చాలా మంది స్పీకర్స్‌ను చూశాను కాని సుబ్బారెడ్డిగారు మేధావిగా అభిప్రాయాన్ని నిష్కల్మషంగా ప్రకటించడంలో ప్రథములని చెప్పవలసివుంటుంది నేను చూసిన స్పీకర్స్‌లో నా దురదృష్ట వశాత్తూ నేను తగువు పెట్టుకున్న స్పీకర్ ఈయనేనేమో కొన్ని సమయాల్లో మనోవేదనతో కఠుధోరణి అవలంబించినప్పటికీ తిరిగి ఆలోచించుకుని మిత్రుత్వాన్ని అవలంభించిన వ్యక్తి ఆయన ఆయన విషయంలో చాలా మధురస్మృతులు జ్ఞాపకం చేసుకోవలసివుంది 1938 వ సంవత్సరంలో అంటే మనలో చాలా మంది చిన్నవారంగా వున్నప్పుడే వారు జిల్లా బోర్డు అధ్యక్షులుగా వున్నారు 74 సంవత్సరాల వరకూ రాజకీయాలలో, అధికారంలో వుండి జీవించినవారు తక్కువేమో అనుకుంటాను వారిలో ఎన్నో సుగుణాలు వున్నాయి వారు ఎన్నో కష్టాలను సహించారు ఎన్నో వ్యతిరేకతలను ఎదుర్కొన్నారు సుఖాలను కూడా అనుభవించారు వారు తమ బిడ్డలను కూడ కోల్పోయి ధైర్యంగా ఆ దుఃఖాన్ని సహించారు వారి రహస్యాలేమిటో నాకు తెలియవు వారి రహస్యాలు ముగ్గురు ముఖ్యమంత్రులకు తెలిసివుంటాయి ఇద్దరు ఇక్కడ లేరు, మూడవ ముఖ్యమంత్రిగారైన వెంగళరావుగారికి వారి రహస్యాలు తెలిసివుండవచ్చు, అందుకే తమ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా తిరిగి తీసుకొనడం గొప్ప విషయం అటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోయిన తరువాత తిరిగి ఉప ముఖ్యమంత్రి పదవికి మరొకరిని తీసుకోవలసిందిగా నాకు కుడి వైపు వున్న మిత్రులు కొందర్ని చెప్పటానికి ఇది సమయం కాదని నేను అనుకుంటున్నాను సుబ్బారెడ్డిగారి గొప్పతనం, పట్టుదల గుర్తు వుండాలంటే కనీసం ఈ శాసన సభ్యుల కాల పరిమితి ముగిసేవరకైనా ఉప ముఖ్యమంత్రి పదవికి మరొకరిని తీసుకోకుండా వుండటం మంచిదని, అలా చేస్తేనే వారిని గౌరవించినట్లు అవుతుందని నేను భావిస్తున్నాను కొన్ని ఘర్షణలు వారి హృదయానికి బరువు కలిగించినా వారు చాలా సున్నితమైన వ్యక్తి అని అనుకోకతప్పదు వారు మరణించడం విచారకరం వారి అనుభవాలను మనం పొందవలసిన సమయంలో వారు మన మధ్యలేకుండా వెళ్ళిపోయారు ఒకసారి ఆయన స్పీకరు పదవిని త్యజించారు మీ వలె ఆయనకూ మంత్రి పదవి తగినది, అని వారు భావించే వారు మీకు మంత్రి పదవి ఎట్లా తగునో అట్లే వారికి కూడా మంత్రి పదవి తగినది, అదృష్టవశాత్తూ వారికి ఆ పదవి నరసింహారావుగారి కాలంలో లభించింది తిరిగి వెంగళరావుగారి కాలంలో కూడా వచ్చింది ఆంధ్రోద్యమంలో వారు పడిన పాట్లు ఇన్నీ అన్నీ కావు అంటీ అంటకుండా వున్నవారు, మాటలు చెప్పి నమ్మకుండా వున్నవారూ చాలా మంది వున్నారు కాని సుబ్బారెడ్డిగారు వున్న

మాటని చెప్పి, నమ్మితూ గోతిలో పడిన వ్యక్తి, ద్రోహం చేశాడు, మోసం చేశాడు అని కొందరు అనవచ్చు. ఒక మనిషి మోసం చేయలేదు, ఒక మనిషి ద్రోహం చేయలేదు బీహారులో పరిస్థితి, గుజరాత్‌లో పరిస్థితి ఇక్కడకు రాకముందే, అటువైపువారు ఇటువైపు రాకముందే వారు వెళ్లిపోయారు అలాంటి పరిస్థితిని చూడకుండా వెళ్ళిపోయారు ఎన్నో కష్టాలకు, ఎన్నో బాధలకు గురి అయిన వ్యక్తి మంచి మిత్రుని కోల్పోయాము మనం ప్రజల మన్ననలు పొందాలంటే వారి నుండి కొన్ని నేర్చుకోవలసివుంది వారి మరణానికి నా సంతాపాన్ని ప్రకటిస్తున్నాను

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను సుబ్బారెడ్డిగారితో గత ఎనిమిది సంవత్సరాల నుండి వున్న అనుభవం వల్ల ఈనాడు వారు ఈ సభలో లేకపోయినా వారి ప్రతిబింబాన్ని మర్చిపోలేకుండా వున్నాము స్పీకరుగా 1967 నుండి 1972 వరకూ అయన చూపించిన వ్యక్తిత్వం కేవలం స్పీకర్‌గానే కాకుండా ఒక ఎక్స్‌పీరియన్స్ పార్లమెంటేరియన్‌గా, భారత దేశంలోనే స్పీకర్స్‌లో ఒక ప్రత్యేక వ్యక్తిగా కీర్తి తీసుకువచ్చారు 1969 లో తెలంగాణా ఎజిటేషన్ సమయంలో ఇక్కడజరిగిన వాగ్వివాదాలతో తమ ఓపికకోల్పోకుండా ఏంతో ఓర్మితో సభా కార్యక్రమాలు నిర్వహించారు ఒక్కొక్కసారి స్పీకర్‌గారి చెయిర్ దగ్గరకు వెళ్లి కాగితాలు లాక్కున్న రోజులు కూడా ఆనాడు వున్నాయి అయినప్పటికీ కూడ తప్పులు చేయడం మానవసహజం తప్పులుచేసినప్పటికి సభ్యులను 5 30
కించపరచకుండా రక్షించేవారు అట్లాగే ఆయన ఒక మోషన్ పైన డిఫీట్ వస్తే, డిఫరెన్స్ ఆఫ్ ఒపినియన్ వస్తే, చైరును రెస్‌పెక్టు చేయడానికి స్పీకరు షిప్‌కు రాజీనామాచేశారు రిజైనుచేసినవెంటనే ఆయనకారును గవర్నమెంటుకు హాండ్ ఓవరు చేసి వేరే కారులో వెళ్లిపోయారు. వారు వారి ప్రిన్స్‌పల్‌కు స్టిక్ ఆన్ అయి స్పీకరు షిప్‌కు రాజీనామాచేశారు తరువాత వారు ఉపముఖ్య మంత్రిగా ఉన్నప్పుడుకూడా ఫెర్టిలైజర్ స్కాండల్ వచ్చినప్పుడు మా అసంబ్లి సభ్యులను, ఆఫీసర్సును పిలిచి డిఫికల్టిస్ ఎట్లాగ ఓవర్ కం కావాలని మా అందరి ఒపినియన్ తీసుకుని ఆ ప్రాబ్లమును చాకచక్యంగా సాల్వ్ చేశారు వారు లేని లోటు తీరనిది వారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను /

శ్రీమతి జి కమలాదేవి (పామర్రు) — అధ్యక్షా, శ్రీ బి వి సుబ్బారెడ్డి గారి మరణం నాకే కాకుండా యావత్ ఆంధ్రప్రదేశ్‌కు దిగ్భ్రాంతి కలిగించింది వారు రాజకీయాలలో పితామహులు కాంగ్రెసు పురోభివృద్ధికి కృషిచేశారు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తీవ్రమైయిన కృషిచేశారు ఆంధ్ర ఉద్యమమునకు లీడర్ షిప్ వహించారు ఆరు సూత్రాల పథకం అమలు జరిగే యీ తరుణంలో ఆంధ్ర తెలంగాణా

సమైక్యత కాపాడే యీ తరుణంలో వారు మరణించడం చాలా విచారించవలసిన విషయం వారు న్యాయవాదిగా జిల్లా బోర్డు అధ్యక్షులుగా, స్పీకరుగా, ఉపముఖ్యమంత్రిగా అసమానమైన ప్రతిభ చూపించారు వారి మరణానికి నా సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానంలో ఏకీభవిస్తూ శలవు తీసుకుంటున్నాను

*Dr (Mrs) Fatimunnisa Begum (Peddakurapadu) :—Hon'ble Speaker, Sir, Sri B V Subba Reddy had a sudden peaceful and silent death as great men often have Though I knew him only for a short period, I found in him all the qualities of a top leader of the masses and a front rank freedom fighter He was well known as an experienced administrator He was a straight-forward person His emotional speeches during the recent agitation, we cannot easily forget With due consideration for his long service to the people of Andhra Pradesh he was chosen for the second time as our Deputy Leader by our Prime Minister May his soul rest in peace I also convey my heartfelt sympathy to the members of the bereaved family Thank you

శ్రీ ఎ వీరప్ప (నల్లమడ) — అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సానుతాప తీర్మానమును బలపరుస్తూ నాలుగు మాటలు చెబుతాను సుబ్బారెడ్డిగారితో నాకు అంతగా పరిచయంలేనప్పటికి ఆంధ్రఉద్యమం సమయంలో నాకు వారితో పరిచయం కలిగింది వారు చాలా ధైర్యంగా వ్యవహరించేవారు కల్మషంలేకుండా వారు ధైర్యంగా వ్యవహరించే వారు. వారు ప్రతిభతో ఎన్నో పదవులు నిర్వహించారు ఆరుసూత్రాల పథకం అమలు జరిగే యీ తరుణంలో వారు చనిపోవటం విచారించవలసిన విషయం వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ యం ఆర్ అప్పారావు (నూజివీడు) —అధ్యక్షా, బి వి సుబ్బారెడ్డి గారితో నాకు 1955 నుంచి పరిచయం అప్పటినుంచి నాకు వారితో సన్నిహిత సంబంధంఉంది వారు చాలా సౌమ్యులు చాల సౌమ్యంగా హుందాగా ఓపికగా స్పీకరుగా ఉండి కార్యక్రమాలు నిర్వహించేవారు ఏవయినా క్లిష్ట పరిస్థితులు అసెంబ్లీలో తలెత్తినప్పుడు చాలా ఓరిమితో చాకచక్యంగా సరిదిద్దేవారు ఇతర శాసనసభలతో పోల్చిచూస్తే ఇక్కడ జరిగిన విషాదసంఘటనలు ఎక్కడా జరిగి ఉండవేమో, వారు చాలా సమర్థవంతంగా కార్యక్రమాలు నిర్వహించే వారు స్పీకరుగా వారు ఇచ్చిన రూలింగ్సు చూస్తే వారి సామర్థ్యం తెలుస్తుంది వారు అడ్వకేటుగా చాలా అనుభవం గడించారు చక్కని ఇంగ్లీషు మాట్లాడేవారు ఆంధ్రఉద్యమంలో చాలా సమర్థంగా లీడర్‌షిప్ వహించారు వారు కులాసాగా లేనప్పటికి ఆ రోజులలో రోజుకు 10-15 మీటింగులకు హాజరయ్యేవారు హార్టు ఎటాక్ వచ్చినప్పటికి లక్ష్య పెట్టేవారుకారు కాకినాడ సభలో ఆత్మాహుతి

చేసుకుందామని చెప్పారు అప్పుడు మేమంతా మా రాజీనామా పత్రాలు వారికి సమర్పించినతరువాత శాంతించారు వారికి విధినిర్వహణలో ఉన్న శ్రద్ధ పట్టుదల వలనే హార్టు ఎటాక్ వచ్చిందనితలుస్తాను వారు ఉపముఖ్యమంత్రిగా ఉండి ఎరువుల అగాదా వచ్చినప్పుడు యం యల్ ఏ స్ ను ఆఫీసర్సును పిలిచి అందరితో మాట్లాడి వారి వారి అభిప్రాయాలు తీసుకుని పరిస్థితి చక్కబరిచారు స్వాతంత్రపోరాటంలో పాల్గొన్నారు వారి కుటుంబంలో కుమారుడు కుమార్తె, చనిపోయినప్పుడు ఫిలాసఫిక్ గా ఉండి అంతవిచారంలోనూ సంతోషంగా ఉన్నట్లు కనిపించేవారు నేను యీ మధ్యన వారిని ఒకటి రెండుసారులు కలవాలని వెళ్ళినప్పుడు వారు రెస్టు తీసుకుంటున్నారని తెలిసినందువలన వారిని కలవలేక పోయినాను వారికుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ యీ సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను

శ్రీ ఎమ్ తులసీదాస్ (సోంపేట) — అధ్యక్షా, శ్రీ బి వి సుబ్బారెడ్డిగారి 5_40 p m
యొక్క మరణం మన రాష్ట్రానికి తీరనిలోటని నేను భావిస్తున్నాను పూర్వం మహాఋషులకు ఎవరిపైన అయినా కోపం వస్తే శపి చేవారు కొందరు మహర్షులు కోపాన్ని ఉపసంహరించుకొనేవారు కొందరు ఉపసంహరించుకోలేక పోయేవారు అలాగే శ్రీ సుబ్బారెడ్డిగారు వారికి కోపంవచ్చినతరువాత ఆంధ్ర ఉద్యమం సృష్టించారు మళ్ళీ శాంతించిన తరువాత ఆంధ్ర ఉద్యమాన్ని తగ్గించుకున్నారు అందుచేత సుబ్బారెడ్డిగారు అటువంటి కోవకు చెందినవారని నేను భావిస్తున్నాను వారు లేని లోటు మనకు కనిపిస్తుంది వారు లేని లోటు పూర్తిచేయడం సాధ్యం కాదని మనవిచేస్తున్నాను ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను

శ్రీ ఇ అయ్యపురెడ్డి (పాన్యం) — అధ్యక్షా, 42 సంవత్సరాలనుంచి కర్నూలు జిల్లాలో అవిచ్ఛిన్నంగా ప్రముఖపాత్ర వహించిన శ్రీ బి వి సుబ్బారెడ్డి గారి గురించి చెప్పాలంటే ఎంతైనా ఉంది బ్రిటిష్ పరిపాలన అవిచ్ఛిన్నంగా జరుగుతున్న రోజులలో, జస్టిస్ పార్టీకి అడ్డులేని రోజులలో 1932 వ సంవత్సరంలో రావు సాహెబ్ రామయ్యశెట్టిగారితో జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటు పదవికి పోటీచేసి ఓడించి జిల్లా అంతా ఆబాల గోపాలంచేత శబాష్ అనిపించుకున్నారు 1932 మొదలుకొని 1974 వరకుకూడా జిల్లాలో ప్రముఖమైన పాత్ర వహిస్తూ వచ్చారు ఆయన అతి సామాన్యమైన రైతు కుటుంబంనుంచి వచ్చారు ఆయనకు జిల్లాలో అప్పటికి ఇప్పటికీ, ఎప్పటికికూడా ఒక డెడికేటెడ్ ఫాలోయింగు ఉన్నది స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు జిల్లా బోర్డు అధ్యక్షులుగా చక్కగా వ్యవహారాలుచేసారు ప్రతిఎలక్షనులోకూడా ఆయన పాల్గొంటూవచ్చారు న్యాయవాదిగా ఉంటూ జిల్లాలో ఒకవిశిష్టమైనస్థానాన్ని పొందారు నేను ఆయనతో చాలా కేసులలోకలసి పనిచేశాను ఆయనతో వ్యతిరేకంగాఉండికూడా చేసాను ఆయనకు

ఒక గుమాస్తాకాని లైబ్రరీ కాని ఏమీలేదు ఆయనే ఆఫీసు అసాధారణమైనటువంటి మేధస్సు ఆయనది కేసు క్షుణ్ణంగా తెలుసుకొనేవారు క్రాస్ ఎగ్జామినేషను వచ్చినప్పుడు నోట్సు ఏమీ లేకుండా చాలా చక్కగా జేసేవారు ఆయనకు ఆయనే సాటి ఆయనను మించి కాని ఆయనతో సమానంగా కాని మా జిల్లాలో ప్రముఖులైన క్రిమినల్ లాయర్సు ఎవరూ సరిరాకుండా ఉండేవారు స్పీకర్ పదవి చేపట్టేవరకు ఆయన కేసులు చేస్తూనేవచ్చారు ఒకప్పుడు స్పీకర్ పదవికి రాజీనామా చేసినప్పుడు అదే వృత్తిని చేపట్టాలనే యోచనకూడా చేసినారు ఆయనలో కొట్టవచ్చినట్లు కనిపించేది ఎమోషను నిర్మొహమాటంగా మాట్లాడడం, ప్రతివాదిని చక్కగా ఒప్పించడం ఆయనకు మొదటనుంచి వున్నటువంటివి ఆయన లేనటువంటి లోటు కర్నూలు జిల్లాకు ఎంతైనా ఉన్నది రాయలసీమకు తీరని లోటని భావిస్తున్నాను ముఖ్యంగా మా జిల్లాలో 4 5 తాలూకాలలో ఉన్నటువంటి సామాన్య ప్రజానీకం "ఇక శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు లేడే-ఇక మనకు ఎవరు" అని అసహాయ స్థితిలో ఉన్నారని చెబితే అతిశయోక్తి కాదు, ఇటువంటి నాయకుడిని కోల్పోయినందుకు విచారాన్ని వ్యక్తంచేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) —అధ్యక్షా, పూజ్యులు శ్రీ బి వి సుబ్బారెడ్డిగారు స్వాతంత్ర్యయోధులు, పరిపాలనాదక్షులు అది వాస్తవం అంతేగాకుండా మంచి ప్రజాస్వామ్యవాది అని నేను అర్థంచేసుకున్నాను ప్రజాస్వామ్యవాది కాబట్టే ఆయన సభను చాలా హుందాగా నడపగలిగారు, సభ్యుల యొక్క హక్కులను చాలా చక్కగా కాపాడగలిగారు అంతేగాకుండా వారు పట్టువిడుపులు తెలిసినవారుకూడా వారు స్పీకరు పదవికి రాజీనామా ఇచ్చినప్పుడు సభ్యులయొక్క అభ్యర్థనలను స్వీకరించి తిరిగి అదే పదవిని స్వీకరించడానికికూడా వెనుకాడలేదు ఆయన ఇతరులయొక్క అభిప్రాయాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చి ప్రజాస్వామ్య వాదాన్ని నిలిపారు ఆంధ్రఉద్యమంలో వారి అభిప్రాయాలు ఎలాంటివైనా ఎమోషన్ డేస్‌లో ఎమోషన్‌గానే ఉన్నారు సామరస్యంగా వ్యవహరించవలసినప్పుడు సామరస్యంగానే వ్యవహరించారు ఈ ఆరు సూత్రాల పథకం ఆమోదానికి డైరక్టుగానో, ఇండైరక్టుగానో వారియొక్క పాత్ర చాలా విశిష్టమైనదని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఆయన నికరమైన కాంగ్రెసు వాది ఆయన ఏ ప్రిన్సిపుల్సును ఒరవడిగా పెట్టుకున్నారో వాటిని చివరవరకు కాపాడు కుంటూ వచ్చారు అందువల్ల ఈనాడు కాంగ్రెసు మళ్లీ ప్రభుత్వం స్వీకరించి వ్యవహరించ గలుగుతున్నదని కూడా నేను మీకు మనవి చేస్తున్నాను ఆయన వాస్తవాలను తెలుసుకొని సందర్భవశాత్తు రకరకాలగా ప్రవర్తిస్తూ వారి ధ్యేయానికి చేరుకో గలిగారని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు వారు లేని లోటు తీరనిది వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ భగవంతుడు వారి ఆత్మకు స్థిరమైన శాంతిని కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

జై హింద్.

శ్రీ స హెచ్ కాశయ్య (పాల్వంచ) —అధ్యక్షా ఆంధ్ర దేశంలో ప్రముఖ నాయకులు శ్రీ బి వి సుబ్బారెడ్డి గారు ఈ నాడు లేకపోవడం మనకు చాలవిచారకరమైన విషయం, ముఖ్యంగా రాష్ట్ర సమైక్యతను కాపాడడానికి ప్రజలలో ఎన్ని విమర్శలు ఉన్నప్పటికీ సమైక్యతను కాపాడడంలో వారు చాల దోహదం చేసారని నమ్ముతున్నాను శాసనసభ స్పీకరుగా కాకుండా డెప్యూటీ చీఫ్ మినిస్టరుగానే కాకుండా ఆంధ్ర కాంగ్రెస్ కార్యచరణ సమితి అధ్యక్షులుగా నాయకులుగా రాష్ట్ర సమైక్యతను గురించి, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు జాతి సమైక్యతను గురించి పాటుపడిన మహానాయకుడు ఆయన తెలుగు జాతి సమైక్యతను గురించి యావద్భారత దేశం ఆందోళన చెందుతున్న సందర్భంలో అనేక విమర్శలకు స్వయంగా లోనై రాష్ట్ర సమైక్యతను కాపాడినటువంటి ఒక మహానాయకుడు ఈ నాడు వారు బ్రతికి యుండవలసిన అవసరం చాలా హెచ్చుగా ఉందని నమ్ముతున్నాను రాష్ట్ర ప్రభుత్వం ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడానికి సంకల్పిస్తున్నటువంటి సమయంలో వారు మరణించడం చాల విచారకరం ఈ పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలు కావాలని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నటువంటి ఈ సమయంలో బ్రహ్మాండమైన ఉద్యమానికి నాయకత్వంవహించి ప్రజలలో విశ్వాసం కలిగినటువంటి శ్రీ సుబ్బారెడ్డిగారులాంటివారు లేకపోవడంవల్ల రాష్ట్రం యొక్క భవిష్యత్తు ఏమి అవుతుందనే ఆందోళన ప్రజలలో లేకపోలేదు వారు ఈ సమయంలో లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి మనకు, తెలుగు జాతికి చాల తీరని లోటని మనవి చేస్తున్నాను వారి ఆరోగ్య విషయంలో వ్యక్తిగతంగా ఎక్కువ శ్రద్ధ వహించలేదను కొంటున్నాను వారిలో ఉన్నటువంటి పట్టుదల మొదలైనవి తెలుగు జాతి యువకులకు మార్గదర్శకంగా ఉండాలని కోరుతూ వారికుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) —అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీ సుబ్బారెడ్డిగారు స్పీకర్ అయిన తరువాతనే వారిని అర్థంచేసుకొనే అవకాశం నాకు కలిగింది స్పీకరుగా చాలచక్కగా వారు తమ కర్తవ్యాన్ని నిర్వహించారు యావద్భారత దేశంలో శాసనసభలు అల్లకల్లోలంగా జరుగుతున్నటువంటి కాలంలో కూడ వారు కొన్ని ప్రెసిడెన్సు కాపాడి హౌసును చాల చక్కగా నడిపారు వారి అధ్యక్ష హయాములో తెలంగాణా ఉద్యమము వచ్చిన సందర్భములో 5–50 p m
చాల అశాంతి, క్లిష్టమైన పరిస్థితి నిర్మాణమయినప్పుడు, వారు శాసనసభను ప్రశాంతంగా నడిపేదాంట్లో చాల శ్రద్ధవహించారు విజయవంతం కూడ పొందినారు వారిలో ధైర్యసాహసాలు, పట్టుదల చాకచక్యము ఇవన్నీ చాల గొప్పగా ఉన్నాయి అటువంటివారు నిండు జీవితాన్ని గడపకుండా మనలను వదిలి వెళ్ళిపోయినారు, వారు ఏర్పరచినటువంటి కొన్ని ఆదర్శాలు ఎప్పటికి మనకు జ్ఞాపకము ఉండగలవు వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని నేను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎస్ నారాయణరెడ్డి (పెనుగొండ) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకముగా బలపరుస్తూ ఒక విషయం మాత్రం చెప్పదలచుకొన్నాను బి వి సుబ్బారెడ్డి గారు శారీరకంగా చనిపోయారే గాని వారి ఆత్మ మాత్రము మన చుట్టూ ఉంటుంది ఈ షట్‌సూత్ర పథకము మనము ఏ విధంగా అమలు జరుపుతాము, న్యాయంగా అమలు జరుగుతుందా లేదా అనేటటువంటిది మాత్రము వారి ఆత్మ గమనిస్తూనే ఉంటుంది మనం ఈరోజు మాటలలో వారి మరణంపట్ల సానుభూతి చెప్పవచ్చు గాని అంతటితో వారి ఆత్మకు శాంతి కలుగదు ఈ షట్‌సూత్ర పథకము అన్ని ప్రాంతాల వారికి తృప్తికరంగా న్యాయంగా ఖచ్చితంగా అమలు జరిగి ఆంధ్ర దేశమంతా అందరూ బాగా ఉన్నారు అనిన రోజు మాత్రమే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది కనుక వారి ఆత్మకు నిజంగా శాంతి కలగాలంటే ఈ షట్‌సూత్ర పథకాన్ని మనము న్యాయంగా, ధర్మంగా అందరికి తృప్తికరంగా ఉండేటట్లు అమలు జరపడానికి కృషి చేయాలి అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి వి రత్తయ్య (తాడికొండ) —1967 నుంచి ఈ సభావేదిక నుంచి వారితో నాకు పరిచయము ఏర్పడింది అయితే ఇటీవల ఉద్యమంలో వారితో చాలా సన్నిహితంగా ఉండే అవకాశం కలిగింది ఆయన గొప్ప వ్యవహారదక్షత కలిగిన వ్యక్తి నిష్కళంకమైన మనస్తత్వము కలవారు వారితో ఒకమారు పరిచయము అయిన తరువాత ఎవరు కూడ వారిని మరచిపోలేరు ఒక విషయం నన్ను ఆకర్షించింది ఇటీవల జరిగిన ఉద్యమంలో వారిని గురించి చాల మంది అపోహపడినారు కాని, వారితో సన్నిహితంగా ముచ్చటించే అవకాశం నాకు కలిగింది నాతో మాట్లాడుతూ వారు ఒక విషయం చెప్పారు ఏదైనా గొప్ప సమస్య వచ్చినప్పుడు మనము దాంట్లో తల దూర్చకపోతే, ఆ సమస్యను నెత్తిమీద వేసుకోకపోతే, దానివలన చాలమంది అనేక కష్టనష్టాలకు బాధలకు గురి అవుతారని చెప్పారు అది నన్ను ఆకర్షించింది వారి మనస్సును, హృదయాన్ని అర్థం చేసుకోకుండా వారి ఉపన్యాసాలను, మాటలను చాల మంది అపార్థము చేసుకొన్నారు ఆ ఉద్యమంలో ఎంతోమంది పిల్లలు ఇన్వాల్వు అవుతున్న ఆపరిస్థితులలో వారే దానిని నెత్తిమీద వేసుకొని నాయకత్వం వహించారుగాని ఏదో ఆలోచన లేకుండా చేసినటువంటిదికాదు అలాగే ఒక చర్చ జరిగినప్పుడుకూడ వారు నిష్కల్మషముగా మాట్లాడేవారు ఎదుటివారి అభిప్రాయాలనుకూడ అర్థంచేసుకొని వారితో ఏకీభవించడంకూడ జరిగేది ప్రజల అభిప్రాయాలను, వారి కష్టసుఖాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించేవారు మంచి ధైర్య సాహసములుగలవారు, నిస్వార్థపరుడు. వారినుంచి నేర్చుకోవలసిన గుణపాఠాలు చాలఉన్నాయి అటువంటివారు ఈనాడు మనకు దూరముకావడం చాల విచారకరము వారి ఆత్మకు

శాంతికలగాలని కోరుతూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి సూర్యనారాయణ (పాయకరావుపేట) —అధ్యక్షా, కీర్తిశేషులు బి వి సుబ్బారెడ్డిగారి మరణవార్తవిని నేను చాల విచారించినాను ఇది మనదేశానికి ముఖ్యంగా మనరాష్ట్రానికి తీరనిలోటు నాకు 1962 నుంచి వారితో పరిచయము ఏర్పడింది మనము మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు శివషణ్ముఖం పిళ్లైగారు స్పీకరుగా ఉండేవారు ఆ తరువాత ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత, నల్లపాటి వెంకటామయ్యగారు ఆ తరువాత రొక్కం లక్ష్మీనరసింహందొర స్పీకరుగా ఉండినారు వీరందరుకూడ ఒక్కసారే స్పీకరుగా వుండినారు కాని సుబ్బారెడ్డిగారు మూడుసార్లు స్పీకరుగా మన సభకు ఎన్నికైనారు ఇది వారి కార్యదక్షతకు గొప్పనిదర్శనము వారి టైములో మాబోటివాళ్లు ఏవైనా ప్రశ్నలు వేసినప్పుడుగాని, షార్టునోటీసు క్వశ్చన్సు వేసినప్పుడుగాని, వాటిలో ఏవైనా పొరపాట్లువుంటే మమ్ములను పిలిచి ఈవిధంగా కాదు ఇది ఈవిధంగా వుండాలని మాకు నచ్చచెప్పి మమ్ములను సరిదిద్దేవారు మావుపన్యాసాలలో ఏవైనా లోటుపాట్లు వున్నప్పటికికూడ, మమ్ములనుపిలిచి సరిదిద్దేవారు శాసన సభ కార్యక్రమాలను నిర్వహించడంలో గొప్ప అనుభవముగలవారు, గొప్ప నాయకులు, గొప్ప ప్రజ్ఞావంతులు ఇటువంటివారు ఈనాడు ఈ శాసనసభలో లేకపోవడం చాలావిచారకరము ఇప్పుడు వారు ఉపముఖ్యమంత్రిగా వచ్చారు కాబట్టి నిజంగా వారు ఈరాష్ట్రానికి ఎంతో సేవచేస్తారని, ముఖ్యమంత్రిగారికి చేదోడువాదోడుగా మనరాష్ట్రాన్ని సక్రమంగా నడిపిస్తారని ఎంతో ఆశపడినాము, అటువంటి వారిని మనము ఈనాడు కోల్పోయినందుకు మన శాసనసభకే కాకుండా, మన ఆంధ్రప్రదేశ్ మొత్తానికే చాలా నష్టదాయకము వారి ఆశయాలు వారి దృక్పథాలను భవిష్యత్తులో మన శాసనసభముందుకు తీసుకువెళ్లి వాటిని నిలబెడుతుందని ఆశిస్తున్నాను చాలామంది వారిచరిత్రఅంతా చెప్పుతూవచ్చారు నాఉద్దేశము ఎవరైనా ఒక మహానాయకుడు కొన్ని మంచిసాంప్రదాయాలు కొన్ని మంచి ఆశయాలు సృష్టించినప్పుడు, వాటిని మనము అనుసరించి నడిపించేటటువంటి భారము మనపైవున్నది తమరు ఇప్పుడు స్పీకర్‌గా వున్నారు వారు మూడుసార్లు స్పీకరుగా ఉండినారు ఏదైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ వచ్చినప్పుడు, అది అవునా కాదా అనేది చక్కగా పరిశీలించి మాలో ఏవైనా పొరపాట్లు ఉంటే పిలిచి మమ్ములను చక్కదిద్దేవారు అటువంటి సత్సాంప్రదాయాలు, ఆశయాలు తమరుకూడ పాటిస్తారని, ఆశిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబములో, వారి వంశములో మళ్లీ అటువంటి గొప్పవారు జన్మించి దేశానికి మన రాష్ట్రానికి సేవచేస్తారని కోరుకొంటూ సెలవుతీసుకుంటున్నాను

6—00 p m శ్రీ జి సైదయ్య (గజ్వేల్) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను నేను మూడు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయినప్పటి నుంచి కూడ బి వి సుబ్బారెడ్డి గారు స్పీకర్‌గా ఉన్నారు నాకు అప్పుడు ఇంతమాత్రమైన మాట్లాడటం రాకపోయెను నేను చెప్పే కొన్ని విషయాలకు వారు నవ్వేది అసెంబ్లీ సభ్యులంతా నవ్వేది నేను జూన్ 4 వ తేదీ వారి ఇంటికిపోయి వారితో మాట్లాడి వచ్చాను 7 వ తేదీ ముఖ్యమంత్రి గారు సిద్దిపేట టూరు వచ్చినప్పుడు నేను వారి వెంట సిద్దిపేట వెళ్లాను 7 వ తేదీ రాత్రి బి వి సుబ్బారెడ్డి గారు ఇక్కడ మరణించినట్లు మాకు సిద్దిపేటలో తెలిసింది వారు ఉపముఖ్యమంత్రి అయిన తరువాత వారి దగ్గరకు నేను వెళ్ళేటప్పుడు ముందు వారికి నా ఎం ఎల్ ఏ కార్డు పంపించాను నా విజిటింగు కార్డు చూసి వారు నవ్వారు నీవు ఈ కార్డు ఎందుకు కొట్టించావు నీకు దర్వాజాలు ఎప్పుడూ ఖుల్లాయే—అని చెప్పి నవ్వారు నేను వారివద్దకు ఎప్పుడు ఏ పనికి పోయినా—లేదనకుండా—సంతోషంగా చేసేవారు నాకు ఎన్నో పనులు చేసి పెట్టారు ఆ విధమైన మరుపురాని మనిషి ఇంకా ఉండవలసిన ధర్మం ఉండెను ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ బి వి సుబ్బారెడ్డి గారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియ జేస్తున్నాను

శ్రీ విజయ శిఖామణి (తిరుపతి) —అధ్యక్షా, ఆంధ్రుల ఆదర్శమూర్తి ఆంధ్రజాతికి గర్వకారణమైన బి వి సుబ్బారెడ్డి గారి ఆత్మ అనంతవాయువుల్లో లీనమైపోయింది వారు తన జాతి ప్రతిష్టను, కాంగ్రెస్ పార్టీ సోల్జర్‌గా కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని, కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపచేయటానికి కంకణం కట్టుకున్న మహావ్యక్తి ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో సమర శంఖాన్ని పూరించి, వీర కాకాని ఆధ్వర్యం క్రింద ఆంధ్రోద్యమ నాయకత్వాన్ని స్వీకరించి ఆ ఉద్యమంలో ఆంధ్రజాతికి, ఆంధ్ర ప్రజలకు ఎంతో గౌరవాన్ని కలుగజేశారు రతనాలసీమ అని పేరుగాంచిన రాయలసీమలో శ్రీ బి వి సుబ్బారెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, సంజీవయ్యగార్ల తరువాత గొప్ప నాయకుడుగా పేరుపొందారు వారికి రాజకీయ అనుభవం ఉన్నన్ని సంవత్సరాలు నా వయస్సు లేదు వారు అసెంబ్లీలో ఏ నిర్ణయం తీసుకొన్నా దృఢవైఖరితో, చిత్తశుద్ధితో తీసు కొనే వారు కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకొనేవారు కారు ఆంధ్రప్రదేశ్ సమైక్యవాది అని నా దృఢవిశ్వాసం ఆనాడు ఆంధ్రజాతి ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు నిలబడాలని కాంగ్రెస్ సిద్ధాంతం ఉన్నప్పుడు వారు కాంగ్రెస్ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలనే దృఢసంకల్పంతో ఆనాడు ఆంధ్రో ద్యమ మహా ప్రవాహానికి అడ్డం వేసి ఆంధ్రజాతి సమైక్యతకు నాంది పలికారు. కేవలం వారివల్లనే ఆంధ్రప్రదేశ్ సమైక్యత సాధించబడింది ఆనాడు ౮౮ మంది కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేకరాష్ట్రం కావాలని చెప్పినపుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వెళ్ళటానికి ఇష్టంలేక, సమైక్య రాష్ట్రమే దేశ సమైక్యతను కాపాడగలదనే విశాల

దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర రాష్ట్ర సమైక్యతకు పాటుబడిన మహా నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి వారి మరణానికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ ఎం సుబ్బారెడ్డి (నందికొట్కూరు) —అధ్యక్షా, బి వి సుబ్బారెడ్డి గారి అకాల మరణం మన శాసనసభకే కాకుండా ఆంధ్ర రాష్ట్రమంతటికి తీరని లోటు వారితో నాకు 1955 నుండి పరిచయం ఉంది నన్ను రాజకీయాలలో దింపినది వారే వారు స్వయం శక్తితో పైకి వచ్చినవారు వారు ఏ ఒకరి ఆదరాభిమానాలతో పైకి రాలేదు స్వయం కృషితో పైకి వచ్చారు వారు పదవిని నిర్లక్ష్యంగా చూసేవారు దానికి తార్కాణం—వారు ఒక తూరి స్పీకర్ పదవికి, రెండవ తూరి ఉపముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు నాలుగు కోట్ల ఆంధ్రులకు న్యాయం చేకూర్చలేకపోయామే మోననే క్షోభతో వారు అకాల మరణానికి గురి అయినారు వారి ఆత్మకు శాంతి కలగాలంటే—మన ముఖ్య మంత్రిగారు యీ షట్సూత్ర పథకాన్ని ఎంత త్వరగా అమలు జరిపితే—అంత త్వరగా వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని నేను మనవిచేస్తున్నాను మన ముఖ్యమంత్రిగారు యీ షట్సూత్ర పథకాన్ని త్వరగా అమలు జరిపి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతున్నాను వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ యీ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ టి నరసింహారెడ్డి (జమ్మలమడుగు) —అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచు కొన్నాను నాకు చిన్నప్పటినుండి వారితో సన్నిహిత సంబంధం ఉండేది వారిది మొట్టమొదట మా జమ్మలమడుగు గ్రామమే వారి తండ్రిగారు మా తండ్రిగారు ఒకే కుటుంబ సభ్యులుగా ఉండేవారు వారిది చాలా చిన్న కుటుంబం అయి నప్పటికీ వారు స్వయం కృషితో పైకి వచ్చారు వారు కాంగ్రెస్‌వారు అయి నప్పటికీ—వారికి 1955 లో కాంగ్రెస్ సీటు ఇవ్వలేదు ఇవ్వకపోయినా, అక్కడి ప్రజలు వారిని నిర్బంధం చేసి వారిచేత కంటెస్ట్ చేయించి గెలిపించారు 1962 లో వారు కాంగ్రెస టికెట్‌కు అప్లయి చేయలేదు సంజీవరెడ్డిగారు ఆయన ప్రతిభను గమనించి వారిని పిలిపించి, కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు వారు అన్‌కంటెస్టెడ్‌గా వచ్చారు 1972 లో కూడ వారు అన్‌కంటెస్టెడ్‌గా వచ్చారు వారికి కర్నూలు జిల్లాలో మంచి పేరు ఉంది ఆంధ్ర రాష్ట్రంలో వారు చాలా గణతకెక్కిన నాయకులు రాయలసీమలో చాల ముఖ్యమైన వ్యక్తులు వారు రాయలసీమకు చాల పాడుపడుతూ వచ్చారు రాయలసీమ అభివృద్ధి కొరకు మనం పాటుబడి రాయలసీమ అభివృద్ధి చేకూరిస్తే—వారి ఆత్మకు శాంతి కలుగుతుందని నావిశ్వాసము నేను యీ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతున్నాను

శ్రీ వి బి తిరుమలయ్య (వికారాబాదు) --అధ్యక్షా, ఈ సభలో మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను బి వి సుబ్బారెడ్డిగారి మరణంతో మన రాష్ట్రానికి ఒక పెద్ద నాయకుని కోల్పోయాము వారు అనేక పర్యాయాలు స్పీకర్‌గా పనిచేశారు అప్పుడు నేను శాసన సభ్యుడుగా లేను నేను 1972వ సంవత్సరంలో శాసనసభ్యుడుగా ఎన్నుకోబడి వచ్చిన తర్వాత వారితో నాకు పరిచయం కలిగింది ఆయన గొప్ప మేధావి, పెద్ద మనిషి వారు మన రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని పెద్దలు చెప్పారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపురం) -అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ప్రవేశ
6-10 p m పెట్టిన సంతాప తీర్మానం బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను శ్రీ సుబ్బారెడ్డిగారితో నాకు పరిచయం 1948 నుంచి యున్నది. వారు మంచి క్రిమినల్ లాయర్ వారు లాయర్‌గా బాగా సంపాదించే రోజులలో రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించి ప్రముఖ పాత్ర వహించిన నాయకులు వారు కర్నూల్ జిల్లా బోర్డ్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు కర్నూలు జిల్లా అభివృద్ధికి ఎంతో పాటు పడి, కర్నూలు జిల్లాకు రాయలసీమకు కూడ గొప్పగా సేవ చేసిన మహా నాయకులని మనవి చేస్తున్నాను రెండు దఫాలు స్పీకరుగా ఉండి సమర్ధతతో నిర్వహించి ప్రతి పక్షాల మన్ననలు పొందిన నాయకులని మనవి చేస్తున్నాను ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో కూడ వారు గొప్ప నాయకుడిగా పేరు పొంది, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం తప్ప గత్యంతరం లేదని నమ్మిన నాయకులలో ఒకరు అని మనవి చేస్తున్నాను ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం చల్లబడిన తరువాత పష్ట సూత్రపథకం తయారు చేసే సందర్భంలో ఢిల్లీకి ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ నాయకులను పిలిచినప్పుడు ప్రధానమంత్రి దగ్గర సంతకం పెట్టే సందర్భంలో వారు ప్రధాన మంత్రితో ఆంధ్రుల అవస్థ, భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎన్నో యిబ్బందులు కలుగుతున్నాయి, ఆంధ్రులను ఎంతో నిర్లక్ష్యం చేస్తున్నారు ఈ పరిస్థితులలో ఆంధ్రులకు వేరేరాష్ట్రం తప్ప గత్యంతరం లేదని పూసగ్రుచ్చి నట్లు చెప్పడం జరిగింది ధైర్యశాలి, నమ్మిన దానిని అనుసరించే వారిలో అగ్ర గణ్యుడని మనవి చేస్తున్నాను వారు లేకపోవడం, మన రాష్ట్రానికే కాదు, మన భారత దేశానికే తీరని లోటు వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ చల్లా సుబ్బారాయుడు (తాడిపత్రి) —అధ్యక్షా, శ్రీ సుబ్బారెడ్డిగారు స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నాకు తెలుసు, వారి నియోజక వర్గం నా నియోజక వర్గం ప్రక్క-ప్రక్కల ఉండడం చేత వారి తాలుకాలో ఏమి జరిగినా, దాని ప్రభావం, మా తాలూకాకు, జమ్మలమడుగు తాలూకాకు వచ్చేది వారి గుణ గణాల గురించి, వారి శక్తి సామర్థ్యాలగురించి, రాజకీయాలలో వారిపాత్రగురించి, కర్నూలుజిల్లాలో ఉన్నాము కనుక మీకు తెలుసు ఈసందర్భంలో రెండువిషయాలు

చెపుతాను 1950 వ సంవత్సరంలో కాంగ్రెసు ఎన్నికలు జరిగినప్పుడు రంగాగారు, సంజీవరెడ్డిగారు పోటీ చేసిన సందర్భంలో ఆ రోజున సంజీవరెడ్డిగారు గెలిచారంటే దానికి ముఖ్య కారకులు సుబ్బారెడ్డిగారు ఆ విధంగా వారు ఆ రోజులలోనే రాజకీయాలలో ప్రముఖమైనపాత్ర వహించారు అదేమో స్తరుగా ఈ మధ్య జరిగిన ఆంధ్ర ఉద్యమంలో వారి నాయకత్వంక్రింద నేను పనిచేయడం ఒరిగింది వారిని అనుసరించి ఉన్నానుకనుక ఒక ఘట్టం చెపుతాను ఢిల్లీకి సంప్రతింపులకు పోయిన సందర్భంలో చవాన్‌గారితో మాట్లాడేటప్పుడు, ఆ రోజు ఒంగోలు ఆదోని, కర్నూలులలో కాల్పులు జరిగినట్లు వార్త వచ్చినప్పుడు వారి కళ్ళనుండి నీళ్ళు రావడం నేను చూశాను ఆరోజంతా వారు బాధపడుతూ ఉన్నారు ఇదంతా నేను కళ్ళారా చూశాను ఉద్యమ సందర్భంలో వారు ఒకటే ఆవేదనపడుతూ ఉండేవారు వారి ఆవేశం చూస్తూవుంటే ఏ సందర్భంలో వారి ఆరోగ్యం దెబ్బతింటుందో, ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం ఉంటూవుండేది ఆనాడు కడపలో జరిగిన సంఘటనలో, వారు ముందు రావడం, నేను వెనక రావడము జరిగింది ఆఖరకు ఎన్ జి ఓస్ హౌస్‌కు వచ్చినప్పుడు ఆ కాల్పులు జరిగిన సందర్భములో వారు అక్కడనుంచి కదలడానికి సుతరాము ఇష్టపడలేదు వారిని ఎత్తుకొని కాంపౌండ్‌లోకి తీసుకొనివెళ్ళడం ఒరిగింది నేను ఆఖరున వెళ్లడం జరిగింది రెండు నిముషాలు ఉంటే వారు లేరు, నేను లేను, ఆరు సూత్రాల పథకం వారిద్వారా కావలసియున్నదికనుక వారు బ్రతకడం జరిగింది వారు ఆవేదనతో మాట్లాడినప్పటికి వారి మాటలబట్టి, వారి నాయకత్వమునుబట్టి, వారు ఊహించిన ధోరణినిబట్టి యువకులనంతా వెంట తీసుకురావడం జరిగింది లేకపోతే మేము అనుసరించిన ధోరణులకు యువకులను వెంట తీసుకురావడానికి అవకాశం లేకుండా పోయేది వారు యువకులను వెంట తీసుకురావడం ఒరిగింది ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వారు ప్రముఖమైనపాత్ర వహించారు వారు చనిపోయిన లోటు ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, ప్రత్యేకంగా రాయలసీమకే కాదు, నాకు కావచ్చు, నరసింహ రెడ్డిగారికి కావచ్చు, ఆ లోటు తీరదు దైవ సంకల్పం ఆ విధంగా ఉన్నది వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని, వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (నర్సీపట్నం) —అధ్యక్షా, 1953 సంవత్సరములో కర్నూలు రాజధాని వచ్చినప్పటినుంచి వారితో నాకు పరిచయం అందరు అన్ని విషయాలు చెప్పారు చర్విత చరణం చేయడం సబబు కాదు 6 వ తారీఖున వారి ఇంటికి వెళ్ళాను ఒకగంట కాలక్షేపం చేసి కులాసాగా మాట్లాడుకొన్నాము 7 వ తారీఖున ఊరికి వెళ్ళాను 8 వ తారీఖు 9 గంటలకు ఈ మాట విన్నప్పుడు ఆశ్చర్యం కలిగింది వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ (పొందూరు) —అధ్యక్షా, గత 20 ఏళ్ళనుంచి పెద్దలు సుబ్బారెడ్డిగారితో పరిచయం యున్నది వారు స్వాతంత్ర్య సమర యోధులుగా, శాసనసభ్యులుగా, స్పీకరుగా, డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు

కూడ వారితో నాకు పరిచయం ప్రజాస్వామ్య నాయకుడు అని చెప్పాలి ఆంధ్ర
ఉద్యమం తరువాత ఆంధ్రదేశానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా శాశ్వత
పరిష్కారానికి ఆరు సూత్రాల పథకాన్ని అమలుపరచటంలో ముఖ్యమంత్రిగారితో
వారు చేదోడు వాదోడుగా ఉండి ఆంధ్రజాతికి యిక్కట్లు లేకుండా శాశ్వతంగా
ఆంధ్రజాతి ఒకే రాష్ట్రంక్రింద ఉండడానికి యిద్దరియొక్క తోడ్పాటు ఉంటుంది
అనుకొన్నాము ఈ మధ్య వారితో మాట్లాడినప్పుడు వారు చెప్పారు వారు
ఏ విషయాలు చెప్పినా, ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆయన స్వంతమనుష్యులమాదిరిగా
మాట్లాడేవాడు ఆయన ఒకరోజు చెప్పారు సంజీవరెడ్డికి నాకు అభిప్రాయబేధాలు
ఉన్నా రాష్ట్రంలో చాల బలమైన ముఖ్యమంత్రి ఆయన మన ఆంధ్రదేశానికి మళ్ళీ
వెంగళరావుకూడ అటువంటి స్ట్రాంగెస్ట్ ముఖ్యమంత్రి వచ్చారు ఇప్పుడు ఈ పరిస్థితు
లలో అందరు ఏకగ్రీవంగా ఉండి పనిచేసుకుంటే రాష్ట్రం బాగుపడడమే కాకుండా
ఆంధ్ర తెలంగాణ అభిప్రాయభేదాలు శాశ్వతంగా పోతాయి ఈ ఆరుసూత్రాల
పథకాన్ని జాగ్రత్తగా అమలు పరచాలి అని హృదయపూర్వకంగా చెప్పారు
6-20 p m ఇటువంటి సమయంలో వారు లేకపోవడం ఆంధ్ర జాతికి ఎంతో నష్టం వారు
ఉద్యమంలో తిరుగుతున్నప్పుడు నన్ను ఒకసారి పిలిపించారు 'నువ్వు ఎందుకు
ఉద్యమంలో చేరడంలేదు ?' అని నన్ను అడిగితే 'దీనివల్ల సామాన్య ప్రజలకు
ఏమి ఉపయోగము ? మనము రైతులనుంచి వచ్చాము, రైతులకు దీనివలన
ఏమైనా ఉపయోగం ఉంటుందా ? చెప్పండి ఉపయోగం గనుక వున్నట్లయితే
నేను తప్పకుండా చేరతాను' అని అన్నాను ఆయన ఏమి చెప్పినా, ప్రజా
స్వామ్యవాది ఎంత ఉద్రేకంతో ఉపన్యాసం చెప్పినా, మళ్ళీ ఒక ఉద్యమాన్ని
నడిపినా, తిరిగి ఆంధ్ర జాతియొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెసు
నుండి బయట పోకుండా ప్రభుత్వంలో వుండి, ఆంధ్ర జాతిని ఒకటిగా చేరుద్దాం
అని నాయకత్వం వహించి ఆయిన తనయొక్క గొప్పతనాన్ని వెల్లడి చేశారు
మనందరం వారి ఆలోచనలను అమలులో పెట్టడానికి ప్రయత్నం చేయవలసి
ఉంటుందని, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని, వారి కుటుంబానికి నా సాను
భూతిని తెలియజేసుకుంటూ, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని
హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను

మిస్టర్ స్పీకర్ —శ్రీ సుబ్బారెడ్డిగారిని యింత ఆకస్మికంగా కోల్పోతా మని, నేడు ఆయన మృతిపట్ల సంతాప తీర్మానంపైన జరిగే ప్రసంగాలు యిక్కడ కూర్చొని వినే దురదృష్టం కలుగుతుందని ఏనాడు కూడా ఊహించలేదు సుబ్బా రెడ్డిగారికి గుండెపోటు రావడం, తృటికాలములో ఆఖరిశ్వాస విడవడం జరిగి పోయింది వారు యింకా మనమధ్య వుండాలని, రాష్ట్ర శ్రేయస్సుకు అనేక సమయాలలో వారు యిచ్చే ఉత్కృష్టమైన సలహాలవల్ల, పరిపాలనా యంత్రాంగంలో వారు రూపొందించే అభ్యుదయ పథకాలవల్ల లాభం పొందాలని మనం, రాష్ట్ర ప్రజలం ఎంతో ఆశించాము కాని, ప్రకృతి ధర్మం ప్రకారం, ఏనాడో ఒకనాడు, మనిషి మరణిస్తాడు అని, మృత్యువు ముందుగా చెప్పిరాదని

తెలిసే యిట్లా ఆలోచించడం మనందరికీ కూడా స్వభావం. నిజానికి సుబ్బారెడ్డిగారి జీవితం పూర్ణ జీవితమనే చెప్పాలి స్వాతంత్ర్య యోధుడుగా, సమర్థుడైన న్యాయవాదిగా, ప్రజానాయకుడిగా పరిపాలనా దక్షుడిగా ఆయన నిర్వహించిన పాత్ర మరువరానిది ఆయనకున్న ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, అకుంఠితమైన కార్యదీక్ష నిరుపమానమైనవి తాను విశ్వసించిన మార్గాలలో ప్రజా సేవకు నిరంతరం కృషిచేసిన త్యాగమూర్తి శ్రీ సుబ్బారెడ్డిగారు యిక మనకు లేరు

ఇట్టి మహావ్యక్తి మరణం సందర్భంగా మీరందరూ వెలిబుచ్చిన భావాలతో హృదయపూర్వకంగా ఏకీభవిస్తూ, వారి ఆత్మకు శాంతి ప్రసాదించమని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని అందజేస్తున్నాను

ఇప్పుడు దయచేసి, మీరందరూ మౌనంగా నిలుచుని, ఈ తీర్మానం పాస్ చేయవలసినదిగా కోరుతున్నాను

The question is

"This House places on record its deep sense of sorrow at the demise of Sri B V Subbareddy, Deputy Cheif Minister and Member, Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The motion was adopted <u>nem con</u> all the Members standing in silence for two minutes

The House now stands adjourned till 10 a m tomorrow (21-6-1974)

The House then adjourned at 6-25 P M to meet again a 10 00 A M on Friday the 21st June, 1974